నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం | 03 మార్చి 2025 | పేజీలు 8

- 54 డివిజన్ నిర్వాసితులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన మంత్రి నారాయణ
- మండల పరిషత్ పాఠశాలలో ప్లే ఎక్విప్మెంట్ శంకుస్థాపన
- గత ప్రభుత్వ హయాంలో ఉత్తుత్తి పట్టాలిచ్చి ప్రజలను మోసం చేశారు
- మంత్రి నారాయణ

మాది మాటల ప్రభుత్వం కాదు..

# చేతల ప్రభుత్వం

2లో





# బురాన్‌పూర్ చెరువు కబ్జా

## ముమ్ముందు ప్రమాదమే..

**ఒకప్పుడు జీవజలంగా ఉన్న బురాన్‌పూర్ చెరువు, ఇప్పుడు అక్రమ నిర్మాణాల కబంధహస్తాల్లో చిక్కుకుంది. చెరువుకట్ట పూర్తిగా ఆక్రమించబడుతూ.. గ్రామ భవిష్యత్తును ముంచెత్తే పరిస్థితి దిశగా సాగుతోంది. రైతులు, స్థానిక ప్రజలు ఈ అక్రమాలను అడ్డుకోవాలని అధికారులను వేడుకుంటున్నా.. ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.**

వెంకటాచలం, మేజర్‌న్యూస్ :

వందల ఎకరాలకు ఒకప్పుడు జీవనాడిగా ఉన్న ఈ చెరువు, ఇప్పుడు ముమ్ముందు చరిత్రగానే మిగిలిపోయే ప్రమాదం ఉంది. చెరువు మొదలు ఖురాన్‌పూర్ గ్రామం వరకు.. పద్మనాభయ్య యార్డు వరకు, కట్టను చదును చేసుకుని ఇళ్లను నిర్మిస్తున్నారు. వీటిని నెలకు రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు అద్దెకిస్తూ పూర్తిగా వాణిజ్యకరణ చేస్తున్నారు.

### స్థానిక నేతల హస్తం..?

ఆక్రమణదారులకు గ్రామంలో స్థానిక నేతల అండ ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇటీవల మీడియాలో వెలుగులోకి వచ్చిన కథనాల ప్రకారం, అక్కడ నివాసం ఏర్పరుచుకున్న కొందరు 'మాకు మా నాయకులే -మిగతా 2లో




ఓపెన్ స్కూల్‌లో..

## ఓపెన్ దోపిడీ

# డబ్బు కట్టు.. కాపీ కొట్టు!

**కావలి విద్యాశాఖలో కొత్త స్కీం వెలుగులోకి వచ్చింది. ఆ స్కీం పేరే డబ్బు కట్టు.. కాపీ కొట్టు. అర్ధాంతరంగా చదువు నిలిపివేసిన వారికి, పదోన్నతుల కోసం ఉన్నత చదువులు చదివే వారికోసం ఓపెన్ స్కూల్ విధానంను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఒకరకంగా ఓపెన్ యూనివర్సిటీ కోర్సుల మాదిరిగా ఓపెన్ స్కూల్ విధానంను ఏర్పాటు చేసింది. అయితే.. మన వసూల్ రాజాలు దీనిని కూడా వదల లేదు.. బేరం పెట్టారు. వాటాలు లెక్క కట్టారు. కావలి డివిజన్‌లో 500 మంది విద్యార్థులకు మొత్తం 25 లక్షలు పైగా వసూళ్లు చేశారు. ఒక్కో విద్యార్థి నుంచి రూ.వెయ్యి నుంచి రూ.2 వేలు వసూలు చేసి పరీక్షలలో మాస్ కాపీయింగ్‌కు గ్రీన్ సిగ్నెల్ ఇచ్చారు. ఓపెన్ స్కూల్లో ఓపెన్ దోపిడీకి తెర లేపారు. విద్యార్థి సంఘాలు తెరపైకి తేవడంతో వీరి భాగోతం వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి. పరిశీలిద్దాం..**




కావలి మేజర్‌న్యూస్:

ఓపెన్ స్కూల్ తరఫున ఇంటర్మీడియట్ పరీక్షలు కావలి సెంటర్లలో రాస్తున్న వారు సుమారు 500 మంది పైగా ఉన్నారు. వీరిలో ప్రస్తుతం ఉద్యోగాలు చేస్తూ.. ప్రమోషన్ పొందాల్సిన వారు, అలాగే పదో తరగతి రాసి చాలా సంవత్సరాలు గడిచిన వారు, హౌస్ వైఫ్‌గా ఉన్నవారు ఎన్నో సంవత్సరాల నుంచి పెండింగ్‌లో పరీక్షలు రాయకుండా ఉండేవారు. ఓపెన్ స్కూల్ తరఫున వారి వారి పరిసర ప్రాంతాలను బట్టి ఆయా సెంటర్లో ఓపెన్ స్కూల్ ప్రభుత్వం గుర్తించి ఆ స్కూళ్లలోనే ఇంటర్మీడియట్ పరీక్షలు రాసేందుకు పరీక్ష ఫీజు చెల్లించి ఈ పరీక్షలు రాసేవారు. అయినప్పటికీ కొందరికి అనుభవం ఉంటుంది. కొందరికి అనుభవం లేకుండా ఉంటుంది. ఈ ఓపెన్ స్కూల్ తరఫున పరీక్షలు రాసే ఇంటర్మీడియట్ వారిని కొంత మంది ఉపాధ్యాయులు చేరి వారి దగ్గర కొంత నగదును వసూలు చేసినట్లు తెలిసింది. ఒక్కొక్క విద్యార్థి నుండి రూ.వెయ్యి నుండి రూ.1500 వరకు వసూలు చేసినట్లు సమాచారం. అయితే ఈ విద్యార్థులు కావలి కొన్ని సెంటర్లలో మాత్రమే ఆ పరీక్షలు నిర్వహిస్తారు. ఎవరైతే ఉపాధ్యాయులు వీరి దగ్గర డబ్బులు వసూలు చేసి పాస్ చేయిస్తామని భరోసా కల్పించారు. గత సంవత్సరంలో కూడా ఇదే విధంగా జరగడం.. అందులో కొంతమందిని డీబార్ చేయడం.. ఇంకొంత మందిని సస్పెండ్ చేయడం కూడా జరిగింది. ఆ విద్యార్థులు మాత్రమే ఈ సెంటర్లలో జిల్లా అధికారులతో కుమ్మక్కై వాళ్ళకి కొంత నగదును ముట్టజెప్పి గత సంవత్సరంలో ఎవరినైతే ఆ సెంటర్స్‌కి ఇన్విజిలేషన్‌గా వేశారో..
ఈ సంవత్సరం కూడా వారే -మిగతా 2లో

# మెట్ట రైతు.. ప్రత్యామ్నాయం వైపు !

**జిల్లాలోని మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లోని మండలాల్లో ఉన్న మెట్ట రైతులు ప్రత్యామ్నాయ పంటలపై ప్రస్తుత ఏడాది మొగ్గు చూపడం జరిగింది. ఈ ప్రాంతాల్లో ఎటువంటి జలవనరులు లేకపోవడంతో వరి లాంటి పంటలను పండించడం గగనమైంది. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపుకు తప్పలేదు. వివరాల్లోకెళితే..**



మర్రిపాడు, మేజర్‌న్యూస్ :

మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని అనంతసాగరం, మర్రిపాడు, ఉదయగిరి, సీతారాంపురం, దుత్తలూరు, వరికుంటపాడు, వింజమూరు తదితర ప్రాంతాల్లో అరుదైన పంటలను పండించడం అసాధ్యమైంది. అందుకు కారణం సాగునీరు లేకపోవడమే. ప్రస్తుత ఏడాది కురిసిన వర్షాలకు కనీసం చెరువుల్లో కూడా నీరు రాకపోవడంతో -మిగతా 2లో



# ప్రజాపక్షంగా జనసేన పార్టీ

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజాపక్షంగా జనసేన పార్టీ ఉంటుందని ఆ పార్టీ సీనియర్ నాయకులు బొబ్బేపల్లి సురేష్ బాబు అన్నారు. ఆదివారం జనసేన పార్టీ ఆవిర్భావ సభ నిర్వహణ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, బొల్లా, అశోక్, సందూరి శ్రీహరి, ఎలికం గిరీష్, అఖిలేష్ గౌడ్, పెడకాల కిషోర్, కావలి మస్తాన్, రహమాన్, తేజ, వెంకీ, సెల్లు, అశోక్, సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

# మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం

- 54 డివిజన్ నిర్వాసితులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన మంత్రి నారాయణ
- మండల పరిషత్ పాఠశాలలో ప్లే ఎక్విప్మెంట్ శంకుస్థాపన
- గత ప్రభుత్వ హయాంలో ఉత్తుత్తి పట్టాలిచ్చి ప్రజలను మోసం చేశారు
- మంత్రి పొంగూరు నారాయణ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగర పరిధిలోని 54వ డివిజన్ భగత్‌సింగ్ కాలనీలో నిర్వాసితులకు మంత్రి నారాయణ ఆదివారం ఇళ్ల స్థలాల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు ఎటువంటి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగకుండా చూస్తామని ఆయన పేర్కొన్నారు. గత ఏడాది పెన్నా తీర ప్రాంతం వెంకటేశ్వరపురం వద్ద రైల్వే బ్రిడ్జి నిర్మాణం కోసం పలువురి ఇళ్లను తొలగించారు. స్థానిక టీడీపీ నేతల ద్వారా విషయం తెలుసుకున్న మంత్రి నారాయణ.. వారికి ఇళ్ల స్థలాలను అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో ఆదివారం 126 మంది నిర్వాసితులైన లబ్ధిదారులకు రెండు సెంట్లు (సుమారు 12 అంకణాలు) స్థలాన్ని కేటాయిస్తూ అందుకు సంబంధించిన పట్టా కాగితాలను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. గత ఏడాది ఎన్నికలకు ముందు వైసీపీ ప్రభుత్వం అప్పట్లో అనేక మందికి పట్టా కాగితాలు ఇచ్చిందని, అయితే ఆయా స్థలాలు వారికి మంజూరు కాలేదని, కొన్ని కోర్టు కేసుల్లో ఉన్నాయని మంత్రి వివరించారు. ఇచ్చిన పట్టా కాగితాలు పరిశీలించామని, అవి పట్టా కాగితాలు కాదని తేలిందన్నారు. వైసీపీ ప్రభుత్వం పట్టా కాగితాల పేరుతో ప్రజలను నమ్మించి మోసం చేసిందని మంత్రి నారాయణ మండిపడ్డారు. నేడు రైల్వే బ్రిడ్జి నిర్మాణం కోసం వెంకటేశ్వర బ్రిడ్జి సమీపంలో గత ఏడాది ఇళ్లను తొలగించడం జరిగిందన్నారు. ఆయా నిర్వాసితులు స్థానిక నాయకులు తనతో చెప్పారన్నారు. నిర్వాసితులకు న్యాయం చేయాలని రెవెన్యూ శాఖ మంత్రితో మాట్లాడి రెండు సెంట్లు స్థలాన్ని మంజూరు చేయించడం జరిగిందన్నారు. తాను ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నానని, న్యాయంగా చేయగలిగినవన్నీ కచ్చితంగా చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్థానికులకు హామీ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం 10 లక్షల కోట్లు అప్పు చేసిందని, అప్పులు తీర్చాల్సిన బాధ్యత మనదేనన్నారు. వాటిని ఎగ్గొట్టాలని చూస్తే ఆంధ్రప్రదేశ్ మరో శ్రీలంక మారుతుందని మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని, పేదలకు సామాజిక పింఛన్లు, సంక్షేమ పథకాలు, రైతులకు ఎన్టీఆర్ భరోసా 20 వేలు, మహిళలకు సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇప్పటికే అమలు చేస్తున్నామన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలోగా తల్లికి వందనం కింద ప్రతి అర్హులైన ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు ఇచ్చి తీరుతామని మంత్రి స్పష్టం చేశారు. 2014-19లో ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఇవ్వాలన్న సంకల్పంతో ఏడు లక్షల టిడ్కో ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరిగిందని, అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మా మీద కక్షతో వాటిని లబ్ధిదారులకు ఇవ్వకుండా నిర్వీర్యం చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అపార అనుభవంతో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నారని, మరికొద్ది రోజులు ప్రజలు సహకరిస్తే మిగిలిన హామీలన్నీ తప్పక నెరవేరుస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ అడిషనల్ కమిషనర్ నందన్, ఆర్డీఓ వంశీకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, కత్తెర శ్రీనివాసులు కప్పిర రేవతి, స్థానిక కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# డబ్బు కట్టు.. కాపీ కొట్టు !



(మొదటి పేజీ తరువాయి)

ఆ సెంటర్లో ఇన్విజిలేటర్లుగా నియమించడం గమనార్హం. ప్రతి విద్యార్థి దగ్గర వసూలు చేసిన నగదును కొంత ఇన్విజిలేటర్లుగా నియమించుకున్న ఉపాధ్యాయులకు, ఇంకొంత నగదును జిల్లా ఉన్నతాధికారులకు ఇచ్చినట్లు జిల్లాలో ఎక్కడ చూసినా ఉపాధ్యాయులు, విద్యార్థులు చర్చించుకోవడం విశేషం. అయితే ఈ ఓపెన్ స్కూల్ సెంటర్స్‌కి పరీక్షలు కంటెక్స్ చేసే ఎగ్జామ్ కంట్రోలర్‌ను ఓపెన్ స్కూల్ తరఫున ఏర్పాటు చేశారు. ఆ సెంటర్లలో రాస్తున్న ఓపెన్ స్కూల్ విద్యార్థులను, ఇన్విజిలేటర్లపై ప్రత్యేక దృష్టి ఉంచాలని విద్యార్థులు, ప్రజా సంఘ నాయకులతోపాటు కొంత మంది ఉపాధ్యాయులు కూడా డిమాండ్ చేస్తున్నారు. ఒకపక్క నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం పరీక్షలు నిర్వహించే సమయంలో ఎక్కడా కూడా అవినీతి, అక్రమాలకు చోటు లేకుండా మంత్రి నారా లోకేష్ చెబుతుంటే.. మరోపక్క సోషల్ మీడియా, ప్రచారాలు జరుగుతున్నప్పటికీ ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న ఉపాధ్యాయులపై ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ సెంటర్స్‌పై సమగ్ర విచారణ జరిపి ఎక్కడ ఈ స్కాం జరిగిందా.. జరుగుతుందా.. అనే విషయాలపై పూర్తిగా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# బురాన్‌పూర్ చెరువు కబ్జా !



(మొదటి పేజీ తరువాయి)

'మాకు మా నాయకులే అనుమతి ఇచ్చారు, అందుకే ఇళ్లను నిర్మించుకున్నాం' అని బహిరంగంగానే చెప్పడం గమనార్హం. చెరువు భూభాగం ఆక్రమణను అరికట్టాలని రైతులు ఇరిగేషన్ ఎస్ఈకి ఫిర్యాదు చేశారు. అయితే ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'ఇలా కొనసాగితే భవిష్యత్తులో నీటి కోసం గ్రామం అల్లాడాల్సి వస్తుంది' అని వారు హెచ్చరిస్తున్నారు.

### ప్రభుత్వం దృష్టి పెట్టకపోతే..

ఒకవైపు ప్రభుత్వం చెరువులను కాపాడాలంటూ పిలుపునిస్తుండగా.. స్థానిక అధికారులు మాత్రం నిశ్శబ్దంగా ఉండడం అనుమానాలను రేకెత్తిస్తోంది. ఇకనైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని, ఆక్రమణలను తొలగిస్తే తప్ప, రాబోయే రోజుల్లో బురాన్‌పూర్ చెరువు పేరుకే మిగిలిపోతుందన్నది వాస్తవం.



# మెట్ట రైతు.. ప్రత్యామ్నాయం వైపు !



(మొదటి పేజీ తరువాయి)

వరి పంట కూడా వేయడం రైతులు మానేశారు. దీంతో మెట్ట రైతులు దిగాలు చెందకుండా జీవనాన్ని సాగించడం కోసం ప్రత్యామ్నాయం వైపు మొగ్గు చూపారు. ఉదాహరణకు మర్రిపాడు మండలంలో ఎక్కువ భాగం అరటి, బొప్పాయి, కరపుచ్చ, నిమ్మ పంటలను ప్రస్తుత ఏడాది సాగు చేస్తున్నారు. ప్రధానంగా దీర్ఘకాలిక పంటలైన జామాయిల్ శ్రీగంధం లాంటి పంటలను కూడా వేయక తప్పడం లేదు. దీంతో పాటుగా కూరగాయల సాగు కూడా గణనీయంగా పెరిగిందని చెప్పవచ్చు. ఈ ప్రత్యామ్నాయ పంటలతో పాటు అంతర్గత పంటలను కూడా రైతులు సాగు చేయడం ప్రారంభించారు. ఆ పంటలను వ్యవసాయ బోర్లను ఉపయోగించి కాపాడుకుంటూ ముందుకు వెళుతున్నారు. ఆ వ్యవసాయ బోర్లు కూడా కొద్ది రోజులకి అడుగంటే ప్రమాదం ఉన్నందున రైతులు దిగాలు చెందక తప్పడం లేదు. పంటలకు కావాల్సిన వర్షపాతం నమోదు కాకపోవడంతో ఈ దుస్థితి నెలకొన్నని రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇకపోతే మిరప పంట కూడా ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడం రైతులు విశేషం. ఆ మిరప పంట రైతులు ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసినప్పటికీ గిట్టుబాటు ధర లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కేవలం మనము 120 రూపాయలు మాత్రమే పలుకుతుందని రైతులు వాపోతున్నారు. అత్యధిక పెట్టుబడులు పెట్టి పంటను సాగు చేసినప్పటికీ మార్కెట్లో గిట్టుబాటు ధర లభించకపోవడంతో నష్టాలు సరిచూడాల్సి వస్తుందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి అలా ఉండగా సాగులో ఉన్న ప్రత్యామ్నాయ పంటలను డ్రిప్పు పైపుల ద్వారా కూడా సాగునీరు అందిస్తుండడంతో కొంతవరకు మేలు అయిందని రైతులు చెబుతున్నారు. మర్రిపాడు మండలంలోని పొంగూరు, కేతిగుంట, పల్లిపాడు, కండ్రిక, పడమటినాయుడుపల్లి, కదిరినాయుడుపల్లి, అనంతపురం తదితర గ్రామాల్లో ప్రత్యామ్నాయ పంటలను రైతులు ఎంచుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మెట్ట రైతులు అల్లాడుతుంటే అధికారులు కానీ, పాలకులు కానీ పట్టించుకున్న దాఖలాలు లేవని మెట్ట రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇకపోతే ప్రధానంగా సోమశిల హై లెవెల్ కోసం ఎదురు చూసి చూసి నిరాశ చెందక తప్పడం లేదని రైతుల అభిప్రాయం వ్యక్తపరుస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ వరుణుడు కరుణిస్తేనే తాము గట్టెక్కేలా లేమని మెట్ట రైతులు చెబుతున్నారు.

# పుష్పయాగ కరపత్రం ఆవిష్కరణ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దర్గామిట్టలో వెలసిన శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి పుష్పయాగ కరపత్రమును నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి కోవూరు జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ.. శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి పుష్పయాగం ఈనెల 6వ తేది గురు వారం అమ్మవారిని ప్రతిష్టించిన రోజు సంద ర్భంగా వివిధ రకాలైన పుష్ప మాలలతో సాయం త్రం 6 గంటలకు పుష్పయాగం అత్యంత వైభవంగా జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి ఉభయకర్తలుగా సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి, పద్మావతమ్మ, నిశాంత్ రెడ్డి, స్వాతి, శశిధర్ రెడ్డి, స్వప్నలు వ్యవరిస్తున్నారని తెలిపారు. భక్తులు పైకార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలను పొందాలని కోరారు. కార్యక్రమంలో కార్య నిర్వాహణ అధికారి, ప్రధాన అర్చకులు, వేద పండితులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సద్వినియోగం కాని పాఠశాల వంటగదులు, మరుగుదొడ్లు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలో గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మించిన వంటగదులు, మరుగుదొడ్లు, కొళాయిలు, ఇ-టాయిలెట్లు ఏమాత్రం సద్వినియోగం కాలేదు. మరి గత ప్రభుత్వం నాడునేడులో నిర్మించే వంటగదులు, మరుగుదొడ్లునైనా వినియోగంలో ఉంచుతారా అనేది చూడాల్సి ఉంది. ఆత్మకూరు ప్రాంతంలో అనేక భవనాలు లక్షలవ్యయంతో నిర్మించడం , వాటిని వినియోగంలోకి తేకుండా వదిలేయడం, కొన్ని అవసరమైన వాటికి భవనాలు పనులు ప్రారంభించి అర్థంతరంగా నిలిచిపోవడం పరిపాటిగా ఉంది. మరి నాడునేడు అంటూ నిర్మించే భవనాలు,వంటగదులు,టాయిలెట్లు అయినా వినియోగంలోకి తెస్తారా అని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో నిర్మించిన మరుగుదొడ్లు, వంటగదులు,కొళాయిలు ఏమాత్రం వినియోగంలో లేకుండా కన్పిస్తుండేవి. తాళాలు వేయబడి, శిథిలమై కన్పిస్తుండేవి. కొన్నిచోట్ల అరాకొరా నిర్మాణాలతో దర్శనమిస్తుండేవి. కొళాయిల కోసం నిర్మించిన దిమ్మెలు దిష్టిబొమ్మల్లాగా కన్పిస్తుండేవి. ఈనాటికీ వాటి పరిస్థితి అదేమాదిరిగా ఉంది. ఈ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్నభోజనం అమలులో ఉన్న విషయం విధితమే. తొలుత ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో మాత్రమే మధ్యాహ్నభోజనం అమలుకాగా అక్కడంతా వంటగదులు నిర్మించారు. కొంతకాలానికి ఉన్నత పాఠశాలల్లో కూడా మధ్యాహ్నభోజనం అమలులోకి రాగా చాలాకాలం తరువాత అక్కడ వంటగదులు నిర్మించారు. ఆత్మకూరు పట్టణంలోని ఈస్ట్, వందూరుగుంట, ఉర్దుబాలుర, ఏసిఎస్ఆర్‌కాలనీ, జ్యోతినగర్, టెక్కా, మండలంలోని అశ్వనీపురం ఉర్దు, కొత్తపాళెం, గొల్లపల్లి, నెల్లూరుపాళెం మెయిన్, రావులకొల్లు, టి.ముస్తాపురం, వెంకట్రావుపల్లి ఎస్‌టి, వెన్నవాడ ఎస్‌సి పాఠశాలలకు తొలుత వంటగదులు లేకపోగా అనంతరం మంజూరయ్యాయని చెబుతుండేవారు. కరటంపాడు, సాతానుపల్లి, మహిమలూరు, కనుపూరుపల్లి, రామస్వామిపల్లి, ఆరవేడు, తదితర గ్రామాల్లో వంటగదులు మంజూరై పనులు ప్రారంభించినా పూర్తిచేయకుండా ఏళ్ళతరబడి దర్శనమిస్తున్నాయి. పాఠశాలల్లో నిర్మించిన వంటగదులు, మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉంటుందే విషయం అందరికీ తెల్సిందే. మధ్యాహ్నభోజనం అమలులో ఉంటే తాగునీటి కొళాయిలు కూడా నిరుపయోగంగా ఉండటంతో అందరూ ఇళ్ళ నుండి తాగునీరు తెచ్చుకుంటూ ఇబ్బందిపడుతుండేవారు. లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన వంటగదులు, మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉండగా నాలుగేళ్ళ క్రితం ఇ-టాయిలెట్స్‌ను నిర్మించారు. వాటిని కూడా వినియోగించకుండానే నిరుపయోగమయ్యాయి. కాగా గత ప్రభుత్వం నాడునేడు కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల్లో అధికవ్యయంతో మౌళికవసతులు కల్పిస్తుండగా అందులో మరుగుదొడ్లు, వంటగదులు కూడా ఉన్నాయి. మరి వాటినైనా వినియోగంలోకి తెస్తారా అనేది సందేహమే అయినా చూడాల్సి ఉంది.








## గ్రీవెన్స్‌లో అధికారులందరూ ఉండాలి

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో జరగనున్న గ్రీవెన్స్ కార్యక్రమానికి అధికారులు అందరు తప్పనిసరిగా రావాలని మండల ప్రజా పరిషత్ ఉన్నతాధికారులు ఆదివారం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు వచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇకనుంచి ప్రతివారం గ్రీవెన్స్ కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు.

### వీర్లగుడిపాడును ఆత్మకూరుకు

## మార్చాలన్నది కంఠశోషేనా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వరదలు సంభవించినా, భారీవర్షాలు కురిసినా, సోమశిల జలాశయం నుండి అధికనీటిని పెన్నానదికి విడుదల చేసినా ఆందోళనకు గురయ్యే గ్రామం, అందరికీ గుర్తుకు వచ్చే గ్రామం ఆత్మకూరు నియోజకవర్గంలోని సంగం మండలం వీర్లగుడిపాడు. ఈగ్రామం సమీపంలోని ఆత్మకూరు మండలంలోకి మార్చాలన్న ఆగ్రామ స్థుల కోరిక కంఠశోషగానే మిగిలింది. కేవలం ఐదారువందల జనాభా, 400మంది ఓటర్లు కలిగిన చిన్నగ్రామమైన అయినా ఇరువైపులా పెన్నా, బగ్గేరు నదులు ఉండడంతో పుష్కలంగా సాగునీటి వసతి కలిగి పైర్లతో పచ్చదనం కళకళలాడుతూ కన్పిస్తుంటుంది. గతంలో వరి, కొబ్బరి, సపోటా, తమలపాకులు తదితర పంటలు అధికంగా ఉండేవి. కొంత కాలం క్రితం రొయ్యలు, చేపల గుంటలు కూడా అధికంగా తీసి కొనసాగించారు. క్రమేణా వాటిని కూడా తొలగించి వరిపైరు సాగుచేస్తున్నారు. తమలపాకుతోటలు పూర్తిగా లేకుండా పోయాయి. కొబ్బరిచెట్లు మాత్రం అధికంగా ఉన్నాయి. కాగా ఈగ్రామానికి సంబంధించి పలు సమస్యలు అనాదిగా ఉన్నా నాయకులు హామీలివ్వడమే తప్ప వాటిని గురించి పట్టించుకున్న దాఖలాలు లేనేలేవు. వీర్లగుడిపాడు ఆత్మకూరుకు ఐదారు కిలోమీటర్ల దూరంలో ఉండగా మధ్యలో బగ్గేరు ఉంది. రాకపోకలు సాగించే అవకాశం లేదు. ఆత్మకూరు మండలంలో తమ గ్రామాన్ని చేర్చాలని, బగ్గేరుపై వంతెన నిర్మిస్తే కేవలం ఐదు కిలోమీటర్లలో ఆత్మకూరు ఉన్నందున, తమ అవసరాలన్నింటికి ఆత్మకూరే అయినందున ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని గ్రామస్థులు అనాదిగా చెబుతుండగా ఎన్నికల సమయంలో మాత్రం నాయకులు ఆలకించడం, అనంతరం మరిచిపోవడం సాగుతోంది.

# ఆత్మకూరులో నిరాటంకంగా సాగుతున్న కంచి సామాజిక సేవలు

▶ 3లక్షల మందికి అన్నప్రసాదవితరణం ▶ సేవే సంతృప్తి అంటున్న నిత్యాన్నదాత




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో, మండలంలో పారిశ్రామికవేత్త, శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి అందిస్తున్న విశేష, అనూహ్య సామాజికసేవలపరంపర నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ప్రజావసరాలు తెలుసుకోవడంలో మేటిగా, ప్రజలకు సేవలందించడంలో ఘనాపాటిగా, నిత్యాన్నదాతగా, సామాజికసేవామూర్తిగా పేరుగాంచిన పరమేశ్వరరెడ్డి పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోట్లాదిరూపాయల స్వంత నిధులతో నిర్వహిస్తుండగా తమ సేవలను అందరూ అందుకోవడం అత్యంత సంతోషకరంగా ఉందని, తామందిస్తున్న సేవలు సంతృప్తినిస్తున్నాయని, తానందించే సేవలకు స్వచ్ఛందంగా సంపూర్ణసహకార మందిస్తున్న వారి సేవలు అమోఘమని, వారికి సర్వదా కృతజ్ఞుడనని పరమేశ్వరరెడ్డి చెబుతున్నారు. 2023 మార్చిలో ఆత్మకూరులోని జిల్లాప్రభుత్వ వైద్యశాలలో ఔట్‌పేషెంట్లు, వారితోపాటు వచ్చే సహాయకులు, ఇన్‌పేషెంట్లవద్ద ఉండే సహాయకులు మధ్యాహ్నం భోజనానికి ఇబ్బందిపడుతున్న పరిస్థితిని పరమేశ్వరరెడ్డి గమనించారు. ఆత్మకూరు పట్టణానికి 2కిలోమీటర్ల దూరంలో హాస్పిటల్ ఉండడం, అక్కడ రోగులు వైద్య పరీక్షలు నిర్వహించాక నడిరూమున పట్టణంలోకి వెళ్ళి భోజనం తెచ్చుకుంటూ ఇబ్బందిపడుతున్నారని భావించిన కంచి తమ సాంబశివచారిటబుల్‌ట్రస్ట్ ద్వారా ప్రతిరోజూ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలని భావించారు. వెంటనే 2023మార్చిలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించి తన జీవితాంతమేకాకుండా తదనంతరం కూడా అన్నదానం కొనసాగించేలా నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అందరికి హోటల్స్‌కన్నా నాణ్యంగా ఉండేలా అన్నిరకాల వంటకాలతో భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమ నిర్వహణకుగాను 65లక్షల రూపాయల వ్యయంతో హాస్పిటల్ ప్రాంగణంలో అధునాతన భవనాన్ని నిర్మించారు. రోజుకు 650నుండి750మంది అక్కడ భోజనం చేస్తూ అత్యంత రుచికరంగా అన్నిరకాల పదార్థాలతో భోజనం సమకూరుస్తున్నారని అందరూ పేర్కొంటున్నారు. ఈకార్యక్రమంలో స్థానిక తెలుగుభారతి సేవాసమితి ప్రతినిధులు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజాసంఘాల వారు స్వచ్ఛందంగా సేవలందిస్తున్నారు. కంచి పరమేశ్వరరెడ్డి ప్రారంభించిన అన్నదాన కార్యక్రమంలో భాగంగా 2023మార్చిలో 1120మంది, ఏప్రెల్‌లో 13341మంది, మేలో 14923మంది, జూన్‌లో 14250మంది, జూలైలో 14167మంది, ఆగస్టులో 14919మంది, సెప్టెంబర్‌లో 14717మంది, అక్టోబర్‌లో 16492మంది, నవంబరులో 17877మంది, డిసెంబర్‌లో 16380మంది భోజనాలు చేశారు.మొత్తం 1,38,186మందికాగా 2024 జనవరిలో 15363మంది, ఫిబ్రవరిలో 16198మంది, మార్చిలో 15531మంది, ఏప్రెల్‌లో 16780మంది, మేలో 16544మంది, జూన్‌లో 16745మంది, జూలైలో 21995మంది, ఆగస్టులో 2302మంది, సెప్టెంబర్‌లో 18156మంది కలిపి 1,57,614మంది భోజనాలు చేయగా ఇప్పటివరకు మొత్తం 3లక్షలక్షలమందికి పైగా భోజనాలు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాను నిత్యాన్నదాకార్యక్రమంగా సాగిస్తున్న కంచిపరమేశ్వరరెడ్డి ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబాలకు 10వేల రూపాయలవంతున ఆర్థికసాయ మందిస్తున్నారు. దాంతోపాటు ఒక శవయాత్రారథాన్ని, ఐదు శవశీతలపేటికలను సమకూర్చారు. ఆత్మకూరు మున్సిపల్ బస్టాండులో, నెల్లూరుపాళెం కూడలివద్ద జనాలు త్రాగునీటికి ఇబ్బందిపడుతుండగా తాగునీటి కేంద్రాలను ఏర్పాటు చేయగా రోజుకు నాలుగైదు వేలమంది మంచినీరు తాగుతున్నారు. పాఠశాలల్లో టెన్త్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు 20వేలు, 15వేలు, 10వేలు వంతున పారితోషికాలు అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నారు. ఇంతటి బృహత్తర సామాజికసేవలందిస్తున్న నిత్యాన్నదాత, శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. తాను చేపట్టిన నిత్యాన్నదాన కార్యక్రమం, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలతో అందరూ సంతృప్తిపడుతుండగా తన మనసు ఉప్పొంగిపోతుందన్నారు. ఈ ప్రసాదాన్ని స్వీకరిస్తూ తమ సేవలను విజయవంతం చేస్తున్నందుకు తనకు ఆనందంగా ఉందంటున్నారు. అందరి సంపూర్ణసహకారంతోనే తాను ఇంతటి బృహత్తర సేవలందించగలుగుతున్నానని, వారందరికీ శతకోటి ధన్యవాదాలన్నారు. అందరి ప్రోత్సాహం తనకు బలాన్నిస్తుందన్నారు. ఈసేవా యజ్ఞం ఒక నదిలాంటిదని, నిరంతరం ప్రవహిస్తూనే ఉండాలని, ఇంకా ఎందరికో తన సాయమందాలని, వారి జీవితాల్లో ఆనందజ్యోతి వెలిగించాలని, అందరి సహాయసహకారాలు ఎల్లవేళలా తమ సేవలకు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. మనందరం కలిసి ఈ సమాజాన్ని మరింతమెరుగ్గా మార్చగలమన్న ప్రగాఢ విశ్వాసం తనకు ఉందని, భగవంతుడిచ్చిన కృపతో తాను అందిస్తున్న సామాజికసేవలు నిరంతరాయంగా కొనసాగిస్తానని, తాను సంతృప్తిచెందుతానని కంచి పరమేశ్వరరెడ్డి పేర్కొన్నారు.

# హై లెవెల్ కెనాల్ నిర్మాణ సాధన సదస్సు




**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ఉదయగిరి నియోజకవర్గాల పరిధిలోని ఆరు మండలాల ప్రజల త్రాగునీరు సాగునీరు అవసరాల కోసం మర్రిపాడు మండలంలో నిర్మించనున్న సోమశిల హై లెవెల్ కెనాల్ (ఆనం సంజీవరెడ్డి రిజర్వాయర్) ను వెంటనే నిర్మించాలని నిర్మాణ సాధన కోసం మర్రిపాడు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రైతు సదస్సు నిర్వహించారు. ఈ సాధన సదస్సులో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు చంద్ర రాజగోపాల్ మెట్ట ప్రాంత త్రాగునీటి, సాగునీటి అవసరాల కోసం నిర్మించనున్న ఈ సోమశిల హై లెవెల్ కెనాల్ నిర్మాణం త్వరగా చేపట్టాలని ప్రసంగించారు. మెట్ట ప్రాంతంలోని 90వేల ఎకరాలకు సాగునీరు లక్షలాదిమంది ప్రజలకు త్రాగునీటికి ఉపయోగపడే ఈ రిజర్వాయర్ ను వెంటనే నిర్మించాలని కోరారు. ప్రభుత్వం మారినా తగు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటికే రెండు నియోజకవర్గాలలోని మెట్ట ప్రజలు సావు త్రాగునీరు లేక నానా అవస్థలు పడుతుంటే అధికారులు పాలకులు పట్టించుకోకపోవడం దారుణమని ఖండించారు. రిజర్వాయర్‌ను ప్రారంభించినప్పటికీ కొంతకాలం నత్తనడకన పనులు జరిగినప్పటికీ అవి కాస్త మధ్యలోనే ఆగిపోయి ప్రజలను నిరాశకు గురి చేస్తుందన్నారు. ఆ సోమశిల జలాలు ఎప్పటికీ వస్తాయో రావో తెలిసే పాపాన పోలేదని ప్రజల నోట వినిపిస్తున్నాయన్నారు. ఈ హై లెవెల్ పన్నులను ప్రారంభించేందుకు తగు ఉద్యమాలు చేయక తప్పదని సాధన కమిటీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, బత్తల రత్నయ్య తదితర సీపీఎం పార్టీ నేతలు కార్యకర్తలు స్థానిక ప్రజలు హాజరయ్యారు.

# గాదెలదిన్నెలో ఎద్దుల పరుగు పందెం పోటీలు



**- విజేతగా నిలిచిన గాదెలదిన్నె ఎద్దులు**

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రినీ పురస్కరించుకొని విడవలూరు మండలంలోని గాదెలదిన్నెలో ఆదివారం ఎద్దుల పరుగుపందెం పోటీలను నిర్వహించారు. గ్రామానికి చెందిన దిలీప్, శేషయ్య, వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో మండల స్థాయి ఎడ్ల పరుగు పందాలను నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి స్థానంలో గాదెలదిన్నెకు చెందిన కోడిమెర్ల వెంకటేశ్వర్లు కు చెందిన ఎద్దులు మొదటి స్థానంలో నిలువుగా పదివేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు. అలాగే రెండో స్థానంలో నిలిచిన తిరుమల ఎడ్లకు 8వేల రూపాయల నగదు బహుమతిని, మూడవ స్థానంలో నిలిచిన ప్రసాద్ బాబాయ్ ఎడ్లకు 6వేల నగదు బహుమతిని, అందజేశారు. ఈ బహుమతులలో మొదటి బహుమతికి నగదును ఊటుకూరు పెదపాలెం గ్రామానికి చెందిన కొండూరు అంకయ్య, రెండో బహుమతి కింద రామతీర్థం గ్రామానికి చెందిన రాఘవ, మూడో బహుమతి కింద వావిళ్ళ గ్రామానికి చెందిన పైడిమాని సాయి నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శివ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


## నేడు విజ్ఞప్తుల దినోత్సవాన్ని ఉపయోగించుకోండి

**- బుచ్చి, తహశీల్దార్ వెంకటేశ్వర్లు**



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెం మండలం తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం విజ్ఞప్తుల దినోత్సవం నిర్వహిస్తున్నామని స్థానిక ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవాల్సిందిగా తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు ఆదివారం ఓ ప్రకటనలో ప్రజలందరిక మండల ప్రజలకు తెలియజేశారు. 03.03.2025 సోమవారం ఉదయం 10.00 జరుగు ఈ కార్యక్రమంలో రెవెన్యూ పరమైన సమస్యలు ఉన్న వారు పాల్గొని తమ యొక్క ఫిర్యాదులను తనకు అందజేయాలని తహశీల్దార్ స్పష్టం చేశారు. పై కార్యక్రమంకు మండల స్థాయి అధికారులు అందరూ హాజరు కావాలని సూచించారు. కావున మండల ప్రజలు తమ యొక్క సమస్యలు ఏమైనా ఉంటే మండల కార్యాలయం నందు జరిగే ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నందు తమ సమస్యలు ఏమైనా ఉంటే అర్జీ రూపములో తెలియజేసి పై కార్యకారమంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## ఆత్మకూరు నియోజకవర్గ వైసీపీ అనుబంధసంఘాల అధ్యక్షుల నియామకం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గ స్థాయి వైసీపీ అనుబంధ సంఘాల అధ్యక్షులను నియమిస్తూ పార్టీకేంద్ర కార్యాలయం జాబితా విడుదల చేశారు. వైసీపీ యువజనవిభాగం అధ్యక్షుడుగా బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలుగా పెమ్మసాని ప్రసన్నలక్ష్మి (జెడ్పిటిసీ మెంబర్), రైతు విభాగం అధ్యక్షుడుగా ఏటూరు రఘురామిరెడ్డి, బిసివిభాగం అధ్యక్షుడుగా చెవుల శ్రీనివాసులు, ఎస్‌టి విభాగం అధ్యక్షుడుగా మానికలచందు, మైనారిటి విభాగం అధ్యక్షుడుగా షేక్ సంధాని, క్రిస్టియన్ మైనారిటీ విభాగం అధ్యక్షుడుగా నందవరం ప్రతాప్, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడుగా బొమ్మిరెడ్డి రవి కుమార్‌రెడ్డి, మున్సిపల్ విభాగం అధ్యక్షుడుగా చెరుకూరు కామాక్షయ్యనాయుడు, ఆర్‌టిఐ విభాగం అధ్యక్షుడుగా సానా వేణుగోపాల్‌రెడ్డి, వాలెంటీర్స్‌విభాగం అధ్యక్షుడుగా ఒంటేరు సుధీర్‌రెడ్డి, గ్రీవెన్స్‌విభాగం అధ్యక్షుడుగా మన్నెం దశరధరామిరెడ్డి, వాణిజ్యవిభాగం అధ్యక్షుడుగా రాచపూడి రమేష్, వీవర్స్‌విభాగం అధ్యక్షుడుగా ముప్పూరి రమణయ్య, వైఎస్‌ఆర్‌టియుసి అధ్య క్షుడుగా కూరపాటి ప్రసాద్‌రెడ్డి, లీగల్‌విభాగ అధ్యక్షుడుగా నందా ఓబులేశు, కల్చరల్ విభాగం అధ్యక్షుడుగా చీర్ల శ్రీనివాసులు, సోషల్‌మీడియా విభాగం అధ్యక్షు డుగా జి.బాలఅంకయ్య, ఐటి విభాగ అధ్యక్షుడుగా గజ్జల నాగార్జునరెడ్డి, ప్రచార విభాగం అధ్యక్షుడుగా అంబటి కృష్ణారెడ్డి, దివ్యాంగుల విభాగం అధ్యక్షుడుగా షేక్ షబ్బీర్, ఇంటలెక్చువల్ ఫోరమ్ అధ్యక్షుడుగా ఏ.కోటిరెడ్డి, బూత్‌కమిటీవిభాగం అధ్యక్షుడుగా సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డిలను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి విడుదల చేశారు.

## నేడు ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ : తహసిల్దార్



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగే ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహసిల్దార్ శ్రీరామకృష్ణ తెలిపారు. ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ దినోత్సవ కార్యక్రమం ఉదయం 10గంటల నుండి ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు హాజరవుతారని తెలిపారు. కావున మండలంలోని ప్రజలు రైతులు పాల్గొని సమస్యలు సమస్ పరిష్కారానికై ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కోరారు.

## గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్థనలు




**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండల పరిధిలోని పల్లిపాడులో వున్నపినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్థన జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా ఆశ్రమ కమిటీ సభ్యులు గంపల మంజుల మహాత్మా గాంధీ విగ్రహానికి నూలు వస్త్రము, ఖాదిమాల సమర్పించారు. అనంతరం ఆశ్రమ స్థానదాత పోనక కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రము, నూలు సమర్పించారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు ఆశ్రమ చరిత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్, స్కూల్ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా విజ్ఞప్తుల దినోత్సవాన్ని సద్వినియోగం చేసుకోండి : తహసిల్దార్ శ్రావణ్ కుమార్



**కావలి, మేజర్‌న్యూస్ :** నేడు కావలి తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు స్థానిక ప్రజలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని పరిష్కరించుకోవాల్సిందిగా కావలి తహసిల్దార్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమం ఉదయం 10గంటల నుండి ప్రారంభమవుతుందని, ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అందరూ హాజరవుతారని, మండల ప్రజలు తమ యొక్క సమస్యలు ఏమైనా ఉంటే మండల కార్యాలయం నందు జరిగే (పీజీఆర్ఎస్) నందు అర్జీ రూపంలో తెలియజేసి, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే ప్రజా విజ్ఞప్తులు రోజున సమస్యలు పరిష్కరించేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక మంచి సదవకాశాన్ని ప్రజలకు కల్పించాలని, కాబట్టి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ముస్లింసోదరులకు రంజాన్ ప్రారంభ శుభాకాంక్షలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గ ముస్లింసోదరులకు రంజాన్ మాస ప్రారంభం సందర్భంగా స్థానిక మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం సాయంత్రం నెలవంక కన్పించడంతో ముస్లింలు రంజాన్‌మాస ఉపవాసాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విక్రమ్‌రెడ్డి వారికి పవిత్రరంజాన్ ఉపవాసదీక్షల ప్రారంభ శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణ, ధాతృత్వం, ధార్మికచింతనల కలయిక పవిత్ర రంజాన్ మాసం అని, అల్లా అనుగ్రహం అందరిపై ఎల్లవేళలా ఉండాలని, జీవితాలను సుఖసంతోషాలతో గడపాలని విక్రమ్‌రెడ్డి కోరారు.

అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి

# నిత్యవసర సరుకులు పంపిణీ : మురళి దంపతులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని బ్రెస్ట్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న కుటుంబానికి హ్యాపీ సేవా సంస్థ సభ్యులు కావలి పట్టణ పాతఊరు విష్ణుఆలయం నందు నివాసం ఉంటున్న కుటుంబానికి కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మురళి దంపతులు మంచి మనసు చేసుకొని ఆ కుటుంబానికి సహాయం చేయాలనే ఆలోచనతో హ్యాపీ సేవా సంస్థ వారితో చెప్పి ఆ కుటుంబానికి కావలసిన నిత్యవసర సరుకులను, కొంత నగదును అందించారు. అనంతరం సమస్త గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా మాట్లాడుతూ.. కావలి పట్టణ డీఎస్పీ కార్యాలయంలో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న కోవూరు మురళి- అనిలా దంపతుల ముద్దుల కుమార్తె పుట్టినరోజు సందర్భంగా ఈ కుటుంబానికి సహాయం చేయడం ఎంతో సంతోషమని వారు తెలిపారు. హ్యాపీ సంస్థ వారు ప్రత్యేక ధన్యవాదాలు కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు గని భాష ఉపాధ్యక్షులు దేవరకొండ విజయ్ సంస్థ సలహాదారులు చేవూరు ప్రభయ్యా హాఫీజ్, ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో సంక్షేమ పథకాలకు పెద్ద పీట : బొజ్జ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర బడ్జెట్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షే పథకాలకు రాష్ట్ర అభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించి పేద బడుగు వర్గాల ప్రజ అభివృద్ధికి పెద్దపీట వేశారని నియోజకవర్గ టీఎన్‌టీయుసీ అధ్యక్షులు బొజ్జ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు, అన్ని ప్రాంతాల సంక్షేమాని పెద్దపీట వేసేలా ఉందని, తెలిపారు. ముఖ్యంగా బలహీన వర్గాల సంక్షేమానికి 47వేల కోట్ల రూపాయల మంజూరు చేయడం బలహీన వర్గాల పట్ల చంద్రబాబు నాయుడ కున్న చిత్తశుద్ధికి నిదర్శనం అని తెలిపారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండే ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి 28వేల కోట్ల కేటాయించడం శుభ పరిణామం అని తెలిపారు. ఎన్నికల్లో వాగ్దానం చేసిన సూపర్ సిక్స్ పథకాలకు బడ్జెట్లో నిధులు కేటాయించడ మంచి పరిణామం అన్నారు. రానున్న విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందన మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం అమలవుతాయని తెలిపారు. మెట్ట ప్రాంతమైన అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రణాలికలు రూపొందిస్తున్నరన్నారు. మిట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రత్యేక చొరవ చూపిస్తున్నారని ఉదయగిరిని పర్యాటక రంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారు రాబోవు రోజుల్లో ఉదయగిరి నియోజకవర్గం సస్యశ్యామలం చేసేందుకు కాకర్ల సురేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం మాగుంట పర్వతమ్మ రోడ్ జీడి కాంప్లెక్స్ నందు మూత్రంగా మూత్ర టెక్నాలజీలతో ఏర్పాటు చేసిన బార్బర్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య అనంతరం క్రిస్టియన్ పేట మూడో లైను వాసు ఐ కేర్ ప్రారంభించారు. అలాగే కావలి పట్టణానికి చెందిన సిద్ధవరపు వెంకటరామిరెడ్డి-అరుణ వారి కుమార్తె అశ్విని రెడ్డి వివాహం జలదంకి మండలం జమ్మలపాలెం కె.వి.ఆర్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆచరించారు. కావలి పట్టణ టీడీపీ నాయకులు ఉప్పాల సుధాకర్- రమాదేవి నూతన గృహ ప్రవేశ సందర్భంగా సత్యనారాయణ వ్రత కార్యక్రమానికి హాజరయ్యారు. స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఘనంగా స్వాగతం పలికి సత్కరించిన పుప్పాల శ్రీనివాసులు అలాగే డాక్టర్ వెంకట్ -పల్లవి కుమారుల పంచకట్టు కార్యక్రమాన్ని కావలి ముసునూరు శ్రీదేవి కన్వెన్షన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కావ్య హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అలాగే టీడీపీ నాయకులు చేగు నారాయణరావు- విజయలక్ష్మి కుమారుల పంచ కట్టు కార్యక్రమం కూడా ఆశీర్వదించారు. కావలి పట్టణ టీటీడీ కళ్యాణ మండపాలు జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కండ్లకుంట మధుబాబు నాయుడు, తిరువీధి ప్రసాదు, నున్న మురళి, కేతిరెడ్డి విష్ణు తేజ రెడ్డి, తదితరులు ఉన్నారు.



## రంజాన్ మాసపు ప్రారంభ శుభాకాంక్షలు

**జలదంకి, మేజర్‌న్యూస్ :** రంజాన్ ముబారక్ 2025 రంజాన్ ఇస్లామిక్ చాంద్రమాన క్యాలెండర్లో తొమ్మిదో నెల, భారతదేశంలో మార్చి రెండవ తేదీన ప్రారంభమవుతుందని. ఈ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు అందరికీ, ఆనందం, ఆశీర్వాదాలు అందాలని కోరుకున్నట్లు జలదంకి మండలం తెలుగు యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి తెలిపారు. ఆదివారం రంజాన్ మాసం ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర మాసంలో భక్తి, కరుణ ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. ఈ రంజాన్ మీ హృదయని శాంతితో, జీవితాన్ని ఆనందమయంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలోని శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు మార్చి 9వ తేదీ నుండి 20 వరకు శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం 9.00 గంటలకు కరపత్రాలు, గోడ పత్రికను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, వెంకయ్య, పొంగూరు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## సెంట్రల్ జైల్ సూపర్డెంట్‌ని కలిసిన మాలకొండ రెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో సామాజిక వేత్త, లోక్‌సత్తా మాలకొండ రెడ్డి ఆదివారం సెంట్రల్ జైల్ సూపర్డెంట్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్.వెంకటేశ్వరరావును మర్యాదగా పూర్వకంగా కలిసి మొక్కను అందించి సత్కరించారు. అనంతరం మాలకొండరెడ్డి మాట్లాడుతూ.. తను విధులు సమర్ధవంతంగా నిర్వహించగల శక్తి, సామర్థ్యాలు ఉన్నాయని గతంలో కూడా కావలి సబ్ జైల్లో తను పనిచేసినప్పుడు తను మీద ఎక్కడా కూడా చిన్న మచ్చ కూడా లేదని, అలాగే ఇంకా ఉన్నత బాధ్యతలు స్వీకరించిన తనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అంతేకాకుండా ఇక్కడ విచారణలో ఉన్న ఖైదీలు, శిక్ష అనుభవించుచున్నవారు వీరి పర్యవేక్షణలో సంతోషంగా, ఆనందంగా ఉండవచ్చని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలం తిరుమల పంచాయతీలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులైన సంతోషాల కుమారుని వివాహానికి మాలేపాటి భానుని ప్రత్యేకంగా ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ యువనేత భాను హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు అట్ల మస్తాన్, అల్లం రమేష్, హరి, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ఉన్న పలు సమస్యలపై చర్చించుకున్నారు.

## ప్రణాళిక బద్ధంగా చదవండి.. ఉత్తీర్ణత సాధించండి



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** పదవ తరగతి విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా ఇష్టపడి చదివి వందశాతం ఉత్తీర్ణతతోపాటు మెరుగైన మార్కులు పొందాలని అనంతసాగర మండల ఎంఈఓ-2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని 10 ప్రభుత్వ పాఠశాలకు సంబంధించి 100రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టారు. ఆదివారం కూడా ఇకనుంచి 10వ తరగతి విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారని అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏ సబ్జెక్టులోనైనా వెనుకబడి ఉంటే వాటిపై కొంత సమయాన్ని అదనంగా వెచ్చించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు ఎమ్మెల్యే థామస్ శుభాకాంక్షలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మహనీయుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు నియమ నిష్ఠలతో ముస్లింలు కఠిన ఉపవాస వ్రతం ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారని క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశం అని శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ విఎం థామస్ అన్నారు. ముస్లింలు అతిపవిత్రంగా భావించే ఈ నెలలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని,ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని,ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాన్‌ను ఆకాశం నుంచి పంపించారని ముస్లింల నమ్మకం అని ఆయన అన్నారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని, రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

## గిరి ప్రదక్షణలో శివ భక్తులకు మజ్జిగ పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరా స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం గిరి ప్రదక్షణ సందర్భంగా విక్రమ్ కాలేజ్ ఇంటర్మీడియట్ 1998-2000 బ్యాచ్ తరపున సేవ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమలో దాదాపు ఆరు వందల మందికి పైగా వాటర్ బాటిల్స్ మజ్జిగ ప్యాకెట్లు మరియు గుడ్డే బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. కైలాసగిరి ప్రదక్షణ చేయడానికి వచ్చిన భక్తులకు సేవ చేసే అదృష్టాన్ని. శ్రీకాళహస్తీశ్వర స్వామి, శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవికి సేవ చేసుకునే అదృష్టాన్ని ఆ దేవుడు మాకు ప్రసాదించినారు. స్వామి అమ్మవార్ల దయతో భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేపడతామని పూర్వ విద్యార్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పులి శ్రీకాంత్. మధు. టీఆర్ బాలాజీ. పుల్లూరు ప్రకాష్. తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ ఉపవాస దీక్షలు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ముస్లింల అతి పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభం కావడంతో శనివారం సాయంత్రం నెలవంకను చూసి ఆదివారం మొదటి రోజు భక్తిశ్రద్ధలతో రంజాన్ ఉపవాసాలను చేపట్టారు. ఆదివారం ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో సహారి( ఉపవాసం) చేపట్టి సాయంత్రం సూర్యాస్తమయంలో సమయంలో ఇఫ్తార్ చేయడం జరిగింది. ఈ రంజాన్ మాసం నెల రోజులు పాటు పూర్తిగా ఐదు పూటల నమాజ్ కాకుండా , ఈ రంజాన్ మాసానికి ప్రత్యేకంగా తరాబి నమాజ్ ను కూడా చేపట్టడం జరుగుతుంది. అదేవిధంగా మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో అల్లా రసూల్ ప్రార్థన చేపడుతూ అతి పవిత్రమైన ఖురాన్ చదవడం జరుగుతుంది. దీంతో పెనుమూరు నూరానీ మసీదులో రంజాన్ ఉపవాస దీక్షలతో ముస్లిం సోదరులతో కిటకిటలాడుతుంది.

## పేదల సేవలో కార్యక్రమంలో కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, మేజర్‌న్యూస్:** పేదల సేవలో కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలో గల షికారి కాలనీలో 'పేదల సేవలో' కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛినిలను టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శనివారం కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛిని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మున్సిపాలిటీ అధ్యక్షుడు రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, టిడిపి నేత వేలు, స్థానిక నేతలు ఉన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగి ఆకస్మిక మృతి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం బీసీ హాస్టల్ లో విధులు నిర్వహిస్తున్న వాసు ఆయన నివాస గృహంలో ఆకస్మిక మరణం చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గత 30 సంవత్సరాలుగా ఏర్పేడు, శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో హాస్టల్లో హెడ్ కుక్కుగా, అటెండర్ గా విధులు నిర్వహిస్తూ మృతి చెందడం బాధాకరమని హాస్టల్ సిబ్బంది పాటల పార్టీ వాసు, భార్య మరణించడం, ఇద్దరు కుమార్తెను పెట్టుకుని జీవనం సాగిస్తూ బతుకు ప్రయాణం చేస్తున్న వాసు మృతి చెందడంతో వారి నివాసంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. మధ్యాహ్నం ఆరోగ్యకరంగా భోంచేసి పడుకున్నా వ్యక్తి గంటలో మంచం మీదనే మృతి చెందారని వార్త కుటుంబ సభ్యులు తెలవడంతో శోకసముద్రంలో కుమార్తెలు, అల్లుళ్ళు కుటుంబ సభ్యులు అశ్ర నివాళులు అర్పించారు.



## పశువులకు టీకాలు వేసుకోండి : పశు వైద్యాధికారి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ఈనెల 30 వరకు పశువులకు సకాలంలో టీకాలు వేయించి వ్యాధులను నిర్మూలిద్దామని మండల పశు వైద్యాధికారిణి చందన ప్రియ తెలిపారు. జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం ద్వారా ఈనెల 1 నుంచి 30 వరకు మండల వ్యాప్తంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పశువుల్లో తీవ్రమైన జ్వరం, నీరసం, నోటి నుండి జోము కారడం, నోటిలో పుండ్లు, కొద్దిపాటి ఎండకు తట్టుకోలేక పడిపోవడం, పాల ఉత్పత్తి తగ్గిపోవడం వంటి లక్షణాలు పశువుల్లో కనిపిస్తే గాలికుంటు వ్యాధి సోకినట్లుగా గుర్తించాలన్నారు. వ్యాధి రాకముందే టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.





# ఘనంగా హల్లో కిడ్స్ నాల్గవ వార్షికోత్సవ సంబరాలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నగరంలోని నాగయ్య కళాక్షేత్రంలో హల్లో కిడ్స్ చిత్తూరు బ్రాంచ్ నాల్గవ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చుడ చైర్ పర్సన్ కటారి హేమలత, విశిష్ట అతిథులుగా విచ్చేసిన హై కోర్టు న్యాయవాది త్రిమూర్తిని, యాక్సిస్ బ్యాంక్ చిత్తూరు బ్రాంచ్ సీనియర్ మేనేజర్ శేఖర్ గుప్త ని సాదరంగా ఆహ్వానించి వారి చేత హల్లో కిడ్స్ యాజమాన్యం జ్యోతి ప్రజ్వలనతో కార్య క్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. మాంటిసోరి విద్యా విధానంలో విద్యను బోధిస్తూ వాస్తవాలకు దగ్గరగా ఫీల్డ్ ట్రిప్స్ ఔట్ డోర్ లెర్నింగ్ విధానానికి ప్రముఖ ప్రాముఖ్యత నిస్తూ, ప్రారంభించిన 4 సంవశ్చరాలలోనే ఇండియా లోని టాప్ 100 బ్రాంచేస్ లో ఒకటిగా ఇన్నోవేషన్ ఇన్ ఎర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేషన్ అవార్డు తో పాటు వరల్డ్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ అవార్డును సొంతం చేసుకున్న ఏకైక విద్యా సంస్థ చిత్తూరు బ్రాంచ్ హల్లో కిడ్స్ అని సగర్వంగా ప్రకటిస్తున్నాం అన్నారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చుడ చైర్ పర్సన్ కటారి హేమలత మాట్లాడుతూ అతి తక్కువ కాలంలో అత్యున్నతమైన అవార్డ్స్ ను కైవసం చేసుకున్న హల్లో కిడ్స్ వార్షికోత్సవ సంబరాలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. యాజమాన్యాన్ని మెచ్చుకుంటూ మరిన్ని అవార్డును సొంతం చేసుకోవాలని హితవు పలికారు.మరో విశిష్ట అతిథి హై కోర్టు న్యాయవాది త్రిమూర్తి మాట్లాడుతూ యాజమాన్యం అధ్యాపక బృందాన్ని బట్టే విద్యార్థులు సాధించే ఫలితాలు ఆధార పడి ఉంటాయని వారిని అభినందించారు. మరో ప్రత్యేక అతిథి యాక్సిస్ బ్యాంక్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శేఖర్‌గుప్త మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ఉన్నత స్థితిలో ఉన్నారంటే దానికి ముఖ్య కారణం బాల్యంలో వారి ఫౌండేషన్ అంత గట్టిగా ఉందని అటువంటి స్ట్రాంగ్ ఫౌండేషన్ ఇస్తున్న యాజమాన్యాన్ని అధ్యాపక బృందాన్ని అభినందించారు. విలు వలకు అధిక ప్రాధాన్యతనిస్తూ పెద్దలను, తల్లి తండ్రులను, ఉపాధ్యా యులను గౌరవించడం, సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ అందరినీ సమ దృష్టితో చూడడం లాంటివి ప్రస్తుత తరుణంలో చిన్నారులకు నేర్పించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.క్రియేటివ్ డైరెక్టర్ పవిత్ర లోహిత్ వ్యక్తిగత పర్యవేక్షణలో అధ్యాపక బృందం దృఢ సంకల్పంతో నిరంతర కృషితో తల్లి తండ్రుల సహకారంతో అతి తక్కువ కాలంలో ఉన్నత శిఖరాలను అధిరోహించామని లోహిత్ కుమార్ పేర్కొన్నార న్నారు. చిన్నారులకు, అధ్యాపక బృందానికి, తల్లి తండ్రులకు వివిధ బహుమతులను అందజేశారు. ముఖ్య అతిథి, విశిష్ట అతిథులను దుస్సాలువతో, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో చిన్నారులు, వారి తల్లి తండ్రులు, అధ్యప బృందం పాల్గొన్నారు.




## గొల్లపల్లి సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ స్టేటస్

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం సి. గొల్లపల్లెలోని సిద్ధార్థ ఇంజనీరింగ్ ఎంబిఎ కళాశాలకు యుజిసిచే "అటానమస్ స్టేటస్' గుర్తింపు లభించిందని కళాశాల చైర్మన్ కొండ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ విద్యా రంగంలో వెనుకబడిన రాయలసీమ ప్రాంత పేద విద్యార్థులకు నాణ్యమైన కార్పోరేట్ విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో వై. కొండారెడ్డి యం. వెంకట్రామిరెడ్డిలు "రాయలసీమ విద్యా సంస్థలను" 1985 సంవత్సరంలో తిరుపతిలో ప్రారంభించారని, ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు దాదాపు 40 సంవత్సరాలుగా, వివిధ కోర్సులను ప్రారంభించి, రాయలసీమ ప్రాంత విద్యార్థులను మేటి ర్యాంకర్లుగా తీర్చి దిద్ది, ప్రపంచ దేశాలన్నింటిలోను వివిధ స్థాయిలలో స్థిరపడేలా చేసామని తెలిపారు. టెక్నికల్ విద్యను కూడా పేద రైతుల పిల్లలకు అందించాలనే సదుద్దేశ్యంతో 2009లో "సిద్ధార్థ ఇంజనీరింగ్ , ఎంబిఎ" కళాశాలను స్థాపించామన్నారు. టెక్నికల్ విద్యతతో పాటు విద్యార్థులకు అన్ని విధాల ట్రైనింగ్ ఇస్తూ, అర్హత కలిగిన విద్యార్థులకు 100 శాతం ప్లేస్మెంట్స్ కల్పిస్తు, ఈ విద్యా సంవత్సరంలో న్యాక్ గుర్తింపును పొంది. నేడు యుజిసి వారిచే అటానమస్ స్టేటస్ (స్వయం ప్రతిపత్తి కలిగిన) కళాశాలగా గుర్తింపు పొందినది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ వై. కొండారెడ్డి, సెక్రటరీ వై. ఆనంద్ రెడ్డి, వైస్ చైర్మెన్ వై. విజయ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. రాజశేఖర్ వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## 2000 మందికి మజ్జిగ పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రిలో భాగంగా స్వామి అమ్మవార్లు గిరి ప్రదక్షణ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి వినుత. కోటా ఆదేశాలు మేరకు తుపాను సెంటర్లో 2000 మంది భక్తులకి మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గం ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్ బలిజసేన శ్రీకాళహస్తి నియోజకవర్గం అధ్యక్షులు కుప్పాల వెంకటేష్ డుమ్ము రాయల్. పట్టణ ప్రధాన కార్యదర్శి గరిక సురేష్. వీర మహిళలు లక్ష్మి, రాజ్యలక్ష్మి, శ్రీమతి యామిని కృష్ణ, నాయకులు దినేష్, వంశీ చౌదరి, దేవసేన. జనసైనికులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్య శిబిరాన్ని ముగించుకున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు




**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ జాతీయ సేవా విభాగం, చెన్నై ప్రాంతీయ డైరెక్టరేట్ వాళ్ళ సంయుక్త ఆధ్వర్యంలో కన్యాకుమారి వివేకానంద కాలేజ్ వేదికగా ఫిబ్రవరి 22వ తేదీ నుండి 28వ తేది దాకా వారం రోజుల పాటు జరిగిన జాతీయ సమైక్యతా శిబిరం శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం నుంచి ఆంధ్రప్రదేశ్ కంటింజెంట్ లీడర్‌గా డాక్టర్ యువశ్రీ,వాలంటీర్స్ రేణుశ్రీ, పావని, లిఖిత కామాక్షి వాణి, శైలజ హాజరయ్యారు.ఈ శిబిరంలో ఎన్నో నైపుణ్యాలను ప్రదర్శించి సేవా దృక్పథాన్ని పెంపొందించుకొన్నారు. ఇందులో దాదాపు 12 రాష్ట్రాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. అన్ని రాష్ట్రాల వారితో సత్సంబంధాలను మెరుగుపరచుకొన్నారు. మనదేశంలోని పలు రకాల సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకున్నారు. దాంతోపాటు మనరాష్ట్ర గొప్పతనాన్ని చాటిచెప్పి అందరి చేత మెప్పు పొందారు. ఈమేరకు శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య రజని, కోఆర్డినేటర్ ఆచార్య విద్యావతి, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## గిరి ప్రదక్షిణ భక్తులకు ఉపాహారం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా గిరి ప్రదక్షిణకి వచ్చిన సనాతన భక్తులకి విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో భక్తులకి ఉపాహారం. చల్లని నిమ్మరసం అందించడం జరిగింది. గిరి ప్రదక్షిణలో స్వామి అమ్మవార్లతో నడిచి వచ్చే భక్తులు వాటిని స్వీకరించారు భక్తుల కోలాహలం నడుమ గిరి ప్రదక్షిణం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ శ్రీకాళహస్తి ప్రఖండ సంయోజక్ శశాంక్ మాట్లాడుతూ పరిషత్ నిర్వహిస్తున్నా కార్యక్రమాలలో కార్యకర్తల సహకారం మరువలేనిది కార్యకర్త సాధనం ధ్యాయ స్ఫూర్తికి అంకితం అనే విధానాన్ని పరిషత్ ద్వారా ముందుకి తీసుకుని వెళ్లుతున్నాం అని ఇదే స్ఫూర్తితో భవిష్యత్తు కార్యక్రమాలు నిర్వహించడానికి శ్రీకాళహస్తీశ్వర స్వావిలు అమ్మవార్ల కృపా కటాక్షాలు కలగాలని ఆశిస్తూ, కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్-శ్రీకాళహస్తి ప్రఖండ సంయోజక్ శశాంక్ కుమార్, బజరంగ్ దళ్ సహ సంయోజక్ లు పవన్,లోకేష్ కార్యకర్తలు సతీష్, సుబ్రహ్మణ్యం, కిషోర్, సురేష్, హరి కృష్ణ, యశ్వంత్, ప్రకాష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.




## రంజాన్ చాంద్ ముబారక్



**నగరి, మేజర్‌న్యూస్:** నెల వంక కనిపించింది. పవిత్ర రంజాన్ మాసం ఆరంభమైంది, నెలంతా ఉపవాసాలు, పవిత్ర ఖురాన్ పఠనం, తరావీ నమాజ్ భక్తి శ్రద్ధలతో చేపట్టే ముస్లింలకు శుభాకాంక్షలు అని ఎమ్మెల్యే గాలి భాను తెలిపారు. అల్లా దయతో క్రమశిక్షణ, శాంతి, సహనం, దాన గుణంతో కఠోర ఉపవాస దీక్షలు సాగాలని అల్లా దేవుడిని ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు.

## పదవీ విరమణ తర్వాత సామాజిక సేవ చేయాలి



**– ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి**

పెద్దపంజాణి, మేజర్‌న్యూస్: పదవీ విరమణ తర్వాత సమాజసేవ చేయాలని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి అన్నారు. మండలం లోని శ్రీ రామాపురం జెడ్పి ఉన్నత పాఠశాలలో ఆదివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారా యణ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి భార్య రేణుకా రెడ్డితో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని, సమాజాన్ని నిర్దేశించే శక్తి ఒక ఉపాధ్యాయ వృత్తికే ఉందన్నారు. పదవి విరమణ పొందిన ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ సందర్బంగా పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయుడు నారాయణను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు,సిబ్బందితో పాటు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ముత్యాలమ్మ గుడి వీధిలో ఉన్న జైన్ ప్రార్థనా మందిరంలో ప్రతినెల మొదటి ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎస్ వి ఎస్ జైన్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నారు. ఆదివారం నిర్వహించిన క్యాంపులో 70 మంది వైద్య పరీక్షలు నిర్వహించుకోగా వారిలో 40 మందికి కంటి ఆపరేషన్లకు అవసరమని వైద్యులు తెలిపారు. వారికి అరవింద్ హాస్పిటల్ లో కంటి ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని చుట్టుపక్కల గ్రామలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంఘ నాయకులు కోరారు.

## కైలాస గిరి ప్రదక్షిణలో అన్నదానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అమ్మవార్ల గిరిప్రదక్షిణలో భక్తులకు భక్తకంటేశ్వర సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు భక్తకంటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినాన ఏర్పేడు మండలం ముసలిపేడు లో వెలసిన భక్త కంటేశ్వర బత్తెనయ్య స్వామి దేవస్థానం వద్ద అన్నదానం చేయనున్నట్లు తెలిపారు. స్వామి అమ్మవార్ల గిరిప్రదక్షిణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తకంటేశ్వర సేవా సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కుప్పంలో ప్రారంభమైన పశు కృత్రిమ గర్భధారణ కేంద్రం

**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పశు ఆరోగ్య కేంద్రం నందు ఉచిత లింగ నిర్ధారిత వీర్యం కృత్రిమ గర్భధారణ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు సంవర్తక శాఖ – పశుగణాభివృద్ధి సంస్థ, రాష్ట్రీయ గోకుల్ మిషన్ రాయలసీమ ప్రాజెక్టు, నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డ్ (ఎన్ డిడి బి ) ద్వారా ఉచిత లింగ నిర్ధారిత వీర్యం కృత్రిమ గర్భధారణ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కుప్పం మునిసిపాలిటీ పరిధిలోని పశు వైద్యశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు, రైతులు పాల్గొన్నారు.




## జిల్లాలో మహిళా సాధికారత వారోత్సవాలు

**చిత్తూరు క్రైమ్, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్తా ఆదేశాల మేరకు జిల్లాలో ఆదివారం నుంచి 8వ తేదీ వరకు మహిళల భద్రత రక్షణకు సంబంధించిన పలు అంశాలపై మహిళా సాధికారత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మణికంఠ చందులు ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా లోని పోలీస్ స్టేషన్ల పరిధిలో సంబంధిత పోలీసు అధికారుల సమక్షంలో ప్రతి పోలీస్ స్టేషన్ నందు మహిళా ఉద్యోగులకు యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించారని, కార్యక్రమం ద్వారా మహిళా ఉద్యోగులకు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడంలో యోగా యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం, ఒత్తిడిని తగ్గించడంలో ఉపయోగ పడుతుందని, ఈ తరహా కార్యక్రమాలు మహిళలకు శక్తిని, మానసిక స్థైర్యాన్ని, స్వీయరక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడానికి దోహదపడతాయని ఎస్పీ తెలిపారు.





## కోళ్ల పరిశ్రమ నిర్వహణపై అవగాహన సదస్సు

**కుప్పం,మేజర్ న్యూస్ :** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో కోళ్ల పరిశ్రమ నిర్వహణ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోళ్ల పరిశ్రమ నిర్వహణ సదస్సు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ముఖ్యంగా బర్డ్ ఫ్లూ అన్నది అపోహ మాత్రమేనని, కోడి మాంసం, కోడిగుడ్లు తినడం వల్ల మానవాళి ఆరోగ్యం పెరుగుతుందన్నారు. కుప్పం ప్రాంతం కోళ్ల పరిశ్రమ నిర్వహణకు అనుకూలంగా ఉంటుందన్నారు.ఇది గుర్తించిన కోళ్ల పరిశ్రమ నిర్వాహకులు ద్రావిడ కూడలి అయిన కుప్పం, పలమనేరు, కర్ణాటక రాష్ట్రంలోని కోలారు ప్రాంతాలలో కోళ్ల పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని స్థానిక రైతులు, యువ పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, కాణిపాకం వెంకటేష్, కోళ్ల పరిశ్రమ శాఖ అధికారులు, కోళ్ల పరిశ్రమల యజమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## నాయీబ్రాహ్మణుల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

**– రాష్ట్ర నాయీబ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు శాంతారామ్**

**కుప్పం, మేజర్‌న్యూస్ :** నాయీ బ్రాహ్మణుల కులస్తుల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం అని టీటీడీ పాలక మండలి సభ్యులు,రాష్ట్ర నాయీబ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు శాంతారామ్ తెలిపారు. కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నాయీబ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు శాంతారామ్,స్థానిక టిడిపి నాయకులు, నాయి బ్రాహ్మణ కుల సభ్యులకు కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో నాయీబ్రాహ్మణులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుడం జరుగుతుందని తెలిపారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో నాయిబ్రాహ్మణుల అభివృద్ధికి చేపట్టిన పథకాల గురించి వివరించారు. నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి టీడీపీ కట్టుబడి ఉందన్నారు. ఇందుకు నిదర్శనంగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టిన పనులను వివరించారు. ముఖ్యంగా నాయిబ్రాహ్మణ కులస్థుల అభివృద్ధికి ముఖ్యమంత్రి 12 రకాల పథకాలను అందిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. వాటిలో భాగంగా ఇప్పటికే దేవాలయాలలో పని చేస్తున్న నాయీబ్రాహ్మణ కులస్థులకు రూ.20,000ల నుండి రూ.25,000 లకు వేతనం పెంచడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్రంలోని 1200 దేవాలయల కమిటి సభ్యులుగా నాయిబ్రాహ్మణులకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. వీటిని కొనసాగిస్తూ కులవృతిని కొనసాగిస్తున్న నాయీ బ్రాహ్మణ దుకానాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నాయి బ్రాహ్మణ కులస్తుల దుకాణాలకు అందిస్తున్న ఉచిత విద్యుత్ కోసం ప్రత్యేకంగా 400 కోట్లను కేటాయించినట్లు తెలిపారు. ఇందువల్ల రాష్ట్ర వ్యాప్తంగా నాయీబ్రాహ్మణ కులస్థులు కొద్దీ కొద్దీగా అభివృద్ధి చెందుతూ లాభపడ్డట్టు తెలిపారు. రాష్ట్రంలోని నాయీ బ్రాహ్మణ కులస్థులు ప్రభుత్వానికి అండగా ఉంటామని ముక్తకంఠంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, మహిళా నాయకురాలు భాగ్యలక్ష్మి త్రిలోక్, నాయీబ్రాహ్మణులు పాల్గొన్నారు.





## సాదాసీదాగా మండల సర్వసర సమావేశం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మహాసముద్రం హేమలత సురేష్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం రోజున మండల సర్వసభ్య సమావేశం సాదా సీదాగా సాగింది.గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,తదితర అంశాలపై ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే ఎంపీడీఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నామమాత్రంగా సాగింది.పూర్తి స్థాయిలో ప్రజా ప్రతినిధులు , అధికారులు రాక,వచ్చిన వారితోనే సమావేశాన్ని తూ తూ మంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకున్నారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మూడు నెలలకు ఒకసారి నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశానికి పూర్తి స్థాయిలో ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడం పలువురిని విస్మయానికి గురి చేసింది.మండల సరసభ్య సమావేశానికి పూర్తి స్థాయిలో ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడంతో ప్రజల సమస్యలను వివరించే వారు లేరని,అధికారులు ఆడిందే ఆట–పాడిందే పాటగా మారిందని ప్రజలు వాపోతున్నారు. మండల సర్వసభ్య సమావేశంలో మండల సమస్యలపై కానీ అభివృద్ధి పై కానీ సమగ్రంగా చర్చ జరిగినదాఖలాలు లేవనివాపోతున్నారు. మండలంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరిగినవి, జరుగుతున్నాయో మండల ప్రజలకు తెలియదు. ఇదిలా ఉండగా మండలంలో పులికల్లు పంచాయతీ పరిధిలోని గొడుగుమానపల్లి గ్రామానికి త్రాగునీటి సౌకర్యార్థం ఆరు నెలల క్రితం ఎంపీ నిధుల కింద 5 లక్షల రూపాయలు మినీ వాటర్ ట్యాంక్ ఏర్పాటుకుమంజూరు అయ్యాయి, అయితే రాజకీయ కక్షతో అధికార పార్టీ నాయకులే అభివృద్ధి పనులను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని సర్వసభ్య సమావేశంలో వైస్ ఎంపీపీ కోదండన్ అధికారులను నిలదీశారు. అదే గ్రామంలో మినరల్ ప్లాంట్ పెట్టుకో ఉన్న అధికార పార్టీ నాయకుడు దీన్ని అడ్డుకుంటున్నాడని సభ ముఖంగా అధికారులు తెలియజేస్తున్నట్లు ఆయన వివరించారు. మండలంలో వివిధ శాఖలు పనిచేస్తున్న అధికారుల తీరు,వాటి అభివృద్ధి, వచ్చిన నిధులపై సమగ్రమైన చర్చ జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు.కొన్ని శాఖల అధికారులు సమావేశానికి గైర్హాజరు కావడంతో ఎంపిపి ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ దొరస్వామి యాదవ్, వైస్ ఎంపిపి కోదండన్, ఎంపిడిఓ నీలకంతేశ్వర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు తీవ్రమైన అన్యాయం

**చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు పముజుల హరి**



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో సౌత్ మోపూర్‌లో నివసిస్తున్న ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు పముజుల హరి మాట్లాడుతూ.. చేనేత పరిశ్రమపై లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తున్నారు. దాదాపుగా లక్ష మగ్గాలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నవి చేనేతపై ఐదు లక్షల మంది కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి. దేశంలోనే వ్యవసాయం తర్వాత అతి పెద్దదైన చేనేత చేనేత రంగం ఒకటి అని చెబుతుంటారు ఎక్కువమందికి ఉపాధి చూపించే పరిశ్రమగా చేనేత ఒకటి బడా పరిశ్రమ దారులకు పరిశ్రమలు పెట్టుకునేందుకు 1000 కోట్ల నుండి పదివేల కోట్లు వరకు ఉపాధి కల్పిస్తారని పేరుతో వారికి వేల ఎకరాలు నీటి సౌకర్యం కల్పించి వేలకోట్ల రూపాయలు రాయితీలు కల్పిస్తారు. అదేవిధంగా లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న చేనేత పరిశ్రమకు 138కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయించడం దారుణమైన పరిస్థితి నెలకొంది. ఈ విధంగా చేనేత కార్మికుల పట్ల చిన్నచూపు చూడడం దారుణంగా ఉంది. ఇందులో త్రిఫ్ట పందు కింద 5కోట్ల రూపాయలు మాత్రమే చేనేత సహకార సంఘాల సభ్యులకు మాత్రమే ఉపయోగపడుతుంది. ఎన్‌సిడిసికి ఐదు కోట్లు, యూనిట్ మాలికి 66కోట్లు కేటాయించడం వలన చేనేత కార్మికుల దగ్గరకు వెళ్ళదు. ఇందులో కేవలం ఐదు కోట్ల రూపాయలు మాత్రమే చేనేత కార్మికులకు లబ్ధి చేకూర్తుంది. మిగిలిన 110 కోట్లు అలంకారప్రాయంగా ఉన్నది. గత ఎనిమిది సంవత్సరాలుగా సహకార సంఘాలకు ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు, యారన్ సబ్సిడీ, పావలా వడ్డీ, రిబేటు, త్రిఫ్ట్ ఫండ్, మార్కెట్ ఇన్వెస్ట్ బకాయిలు చెల్లించే ఊసే బడ్జెట్లో కనపడటం లేదు. సీఎం చంద్రబాబు నాయుడు నేతన్న నేస్తం కంటే మెరుగైన పథకాలు అందిస్తామని చెప్పి బడ్జెట్లో ఆ వూసే లేకుండా చేశాడు. భారతదేశంలోని అనేకమంది చేనేత కార్మికులు చేనేత కార్మిక సంఘాల నాయకులు పోరాటాలు చేసినందు వల్ల 1985వ సంవత్సరంలో ఆనాటి భారత ప్రభుత్వం వస్త్ర ఉత్పత్తుల పైన ఉన్నటువంటి 11 రకాల రిజర్వేషన్ చట్టాన్ని పార్లమెంట్లో రూపకల్పన చేయడం జరిగింది. అలాంటి చట్టాన్ని ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయి. చేనేత వస్త్రాలపై జీఎస్టీ, రియంబర్స్మెంట్ అమలు చేస్తామని నమ్మబలికి బడ్జెట్లో పెట్టకపోవడం చేనేత కార్మికులను అవమానపరచడమైనది. ఎంత దారుణమైన పరిస్థితి చేనేత కార్మికులు ఎన్నడూ ఊహించుకోలేదు. ఇప్పుడైనా ప్రభుత్వం మేలుకొని చేనేత కార్మికుల పట్ల బడ్జెట్లో పెట్టవలసిన అమౌంట్‌ని పునరాలోచించి పెట్టవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయం మీద చేనేత కార్మికులకు తగు న్యాయం జరిగే వరకూ పోరాటాలు జరుగుతూనే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత రాష్ట్రస్థాయి నాయకులు జిల్లా స్థాయి నాయకులు మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

# విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

**9000118811, 9963827227**

# జిల్లా పరిషత్ నిధులతో వాటర్ ప్లాంట్ మంజూరు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు గ్రామపంచాయతీ పరిధిలోని కనియంపాడులో నూతనంగా జిల్లా పరిషత్ నిధులతో వాటర్ ప్లాంట్ మంజూరైన సందర్భంగా ఆదివారం మండల నాయకులు టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు, జడ్పిటిసి రావిళ్ళ నాగేంద్ర, వైస్ ఎంపీపీ దేవనబోయిన మధు, నక్కల గండి రిజర్వాయర్ చైర్మన్ వేమూరి మధు భూమిపూజ చేసి టెంకాయ కొట్టి బోరు ప్రారంభించడం జరిగిందని మండల ప్రధాన కార్యదర్శి పోలిబోయిన శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా జడ్పిటిసి రావెళ్ల నాగేంద్ర మాట్లాడుతూ.. ఉదయగిరి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు జిల్లా జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ వరికుంటపాడు మండలానికి జిల్లా పరిషత్ నిధులతో 20 లక్షలు రూపాయలు కూడిన వాటర్ ప్లాంట్లు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి మండల ప్రధాన కార్యదర్శి పోలిబోయిన శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ.. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా కనియంపాడు గ్రామనికి వాటర్ ప్లాంట్ మంజూరు చేయాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకెళ్లగా ఇచ్చిన మాట ప్రకారం మూడు నెలలో మా గ్రామానికి జిల్లా పరిషత్ నిధులతో ఐదు లక్షల రూపాయలు మంజూరు అయ్యేలా కృషిచేసిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు గ్రామ ప్రజలు, మండల ప్రధాన కార్యదర్శి పోలిబోయిన శ్రీకాంత్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. మా గ్రామంలో వాటర్ ప్లాంట్ మంజూరు కొరకు సహకరించిన జడ్పిటిసి రావెల నాగేంద్ర, మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అలకలతోపు ఉత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం మూలాపేటలోని శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం చప్పర ఉత్సవం, రాత్రి ఊరేగింపు పై స్వామి అమ్మవార్లు దర్శనమిచ్చారు. స్వామి అమ్మవార్లు అలకలతోపు ఉత్సవం జరిగింది. అలకలతోపు ఉత్సవం అనగా అమ్మవారు స్వామి వారిపై అలిగి బూలోకంలో ఉంటారు, అమ్మవారిని వెతుకుకుంటూ భూలోకం వచ్చి అమ్మవారి అలక మాన్పించి ఇరువురు పార్వతీపరమేశ్వరులుగా తిరిగి కైలాసంకు తిరిగి వెళ్ళుట విశేషమును అలకలతోపు ఉత్సవంగా నిర్వహిస్తారు. పేట ఉత్సవం అనంతరం స్వామి అమ్మవార్లు ఇద్దరినీ కలిపి ఉత్సవంగా జరుపుతారని ప్రధాన అర్చకులు తెలిపారు. ఈ వేడుకలు చూడడానికి భక్తులు విశేషంగా తరలి వచ్చారు. భక్తులకు దేవస్తానం వారు తీర్ధ ప్రసాదాలు అందించారు. మహిళలు కోలాట నృత్యాలతో అలరించారు. ఈ వేడుకలు దేవస్థాన కార్యనిర్వహణాధికారి, ఆలయ సిబ్బంది ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## రంజాన్‌మాస ప్రారంభ శుభాకాంక్షలు : మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పవిత్ర రంజాన్‌మాస ఉపవాసాల ప్రారంభం సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గంలోని, జిల్లాలోని ముస్లిం సోదరులందరికీ రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో పవిత్ర ఉపవాస దీక్షల ద్వారా భగవంతుని కృపను పొందేందుకు తోడ్పడే పర్వదినం రంజాన్ అని ఆయన పేర్కొన్నారు. నెలవంక దర్శనంతో ఉపవాసదీక్షలను ప్రారంభిం చిన సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సమతాభావాలను పెంపొందించేందుకు రంజాన్‌మాసం దోహదపడుతుందన్నారు. సామరస్యాన్ని పెంపొందిస్తూ అన్నివర్గాల ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని ఆనం కోరారు. ముస్లింల సంక్షేమ కోసం తమ కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతాక్రమంలో కృషిచేస్తుందని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

## ద్విచక్ర వాహనాలను తనిఖీ : ఎస్ఐ



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఆదూరుపల్లి నుంచి చిత్తలూరు వెళ్లే మార్గంలో ఎస్ఐ తిరుమల ద్విచక్ర వాహన దారులపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్నవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ తదితర పత్రాలను పరిశీలించారు. అన్ని పత్రాలు కలిగి ఉండాల్సిన అవసరాన్ని వాహనదారులకు తెలియజేశారు. తదుపరి, మైనర్ బాలురు వాహనాలు నడపకూడదని, తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు గురికాకుండా చూడాలని హెచ్చరించారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించకపోతే జరిమానాలు విధించనున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల కారణంగా వాహన దారులు క్రమశిక్షణగా వాహన నడిపేందుకు ప్రోత్సహించబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. పోలీసులు చేపట్టిన ఈ తనిఖీలు వాహనదారులలో చైతన్యం కలిగించేలా జరిగాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన ఎస్సీ సెల్ అధ్యక్షుడు

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** విడవలూరు వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన కాగోల్లు చిన్న మస్తానయ్య కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మొక్కలు అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నవీన్‌కుమార్ రెడ్డి, నాయకులు అచ్యుత్‌రెడ్డి, ఉదయ భాస్కర్, వివేకానందరెడ్డి, జడ్పిటిసి భక్తవత్సలయ్య, వరిణి సర్పంచ్ రావేల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

